# ఆనాటి రాత్రి

ఆర్. యమ్. చిదంబరం

నాన్న ఉత్తరం అప్పుడే అందింది చెల్లాయికి పుట్టినరోజని, వెంటనే బయలుదేరి రమ్మని రాశాడు. మావూరు ట్రైనుకు సరిగ్గా పదిమైళ్ళ దూరంలోఉంది. సరైన రోడ్డు లేకపోవటం మూలాన సరాసరి కార్లులేవు చుట్టుతిరిగి వెడితే ముప్పై మైళ్ళు ప్రయాణం చేయవలసి వుంటుంది. అందుకైనా సమయం దాటి పోయింది గడియారంవంక చూశాను అయి దైంది

'ఏవిటి కర్తవ్యం?' అని ఆలోచిస్తుండగా సుందరం నా భుజంమీద చరచి 'ఏవిటం డోయ్! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు?' అనడిగాడు.

నీట మునుగుతున్న వాడికి గడ్డిపరక దొరికి నట్టు నాకు సుందరం దొరికాడు. అతను ధన లక్ష్మి లారీ సర్వీసులో డ్రైవరుగా వుంటున్నాడు. సంగతి సందర్భాలు వివరించాను. 'అరె!.... తేగలపాడు వెళ్ళాలనేకదూ మీ ఆలోచన?.... అయితే ఇంకేం? పదండి మన లారీ వెడు తోంది ఆంజనేయస్వామి సరైన సమయానికి రప్పించాడన్నమాట....'

సుందరాని కేవిధంగా కృతజ్ఞత చెప్పాలో తెలియలేదు 'అయితే మీ లారీ ఆ గతుకుల రోడ్డంట వెడుతుందటండీ! అదీకాక ప్రయాణం రాత్రి పెట్టుకున్నారు సంగతేవిటి?'

'ఎలాగోలాగ వెళ్ళాల్సిందని మేనేజరు వుత్త రువు. అక్కడ బియ్యపు బస్తాల లోడింగు ఉంది....కదలండి మరి. ఆలస్యమవుతోంది.'

చేతిసంచీలో సామాను సర్దుకుని అతన్ని వెంబడించాను. లారీ సిద్ధంగాఉంది. సుందరం పక్కన కూచున్నా. క్రమంగా చీకటి పడు తోంది.

'ఈ రోడ్డంట వెళ్ళటమంటే నాకు మహా భయం సుమండీ! అందులోనూ రాత్రివెళ్ళటం ఇదే మొదటిసారి. అమావాస్య చీకటి. తప్పని సరైంది కాని లేకపోతే లక్ష వరహాలిచ్చినా కదలను.'

లారీ రొదలో అతనిమాటలు నాకు స్పష్టంగా వినపడలేదు. బారెడు మీసాలు—కండలు పెంచి జీవితంలో ఎన్నో ఎదురుగాలుల్ని ఎదు ర్కున్న అతనికే భయంగా వున్నప్పుడు, నీడల్ని సహితంచూసి జడుసుకునే నా మన స్థితి వూహించాల్సిందే! గతుకులరోడ్డు కావటం మూలాన లారీ నెమ్మదిగా వెడుతోంది. బీడీ కాలుస్తూ ఏదో దీర్ఘాలోచనలో మునిగిపోయా డతను బాట కిరుప్రక్కలావున్న చెట్లు తలలు విరియబోసుకున్న దెయ్యాల్లా కనిపించాయి.

పెద్దగా అరిచి, లారీ హఠాత్తుగా ఆగి పోయింది.

'బ్యాటరీ కూడా మూడువంతులు అయి పోయినట్టుంది—చిత్రం! సరిగ్గా నాలుగురోజుల క్రితమే కొత్తబ్యాటరీ వేశాను' అంటూ సుందరం క్రిందకుదిగి టార్చి లైటు వెలుగులో ఇంజనుమరమ్మతు చేయటం మొదలుపెట్టాడు.

కథానిక

చుట్టూ చూశాను జీభూతంలా చీకటి. కీచురాళ్ళ ధ్వని ఓ వంక-దూరంగా గుంపుగా

కాళంగా తీసుకుని సుబ్బన్నకూడా అతన్ని యంత్రంలా వినియోగించుకునేవాడు,

దురదృష్టం కొలదీ వెంకన్నకు నలుగురూ కలిసి పెళ్ళి చేశారు అదేం ఖర్మో-లేక ఏ మునీశ్వరుడి శాపమో కాని-ముప్పాతిక మూడు వంతులు అమాయక భర్తలకు అందమైన భార్యలు దొరుకుతారు. అలాగే వెంకన్న పెళ్ళాంకూడా బొగ్గుల్లో మాణిక్యం, అంతటి గడుసుది కూడా

పెళ్ళై గిరుక్కున మూడు నెలలు తిరగక పూర్వమే వెంకన్న మంచం పట్టాడు అందుక్కారణం విశ్రాంతి లేకుండా గొడ్డులా పని చెయ్యటమేనని ఆయుర్వేద వైద్యం పోస్టలు ట్యూషనుద్వారా నేర్చుకున్న ఆచార్యులుగారు సెలవిచ్చారు. సుబ్బన్న ఒకటి రెండు సార్లు అతని గుడిసెకువచ్చి పరామర్శించి పోయాడు వారం తిరిగింది కాని వెంకన్న రోగంలో మార్పులేదు 'ఒరేయ్! ఎంకన్నా!...ఆచార్యులుగోర్ని కలిసి మాటాడాను నీకు నయం కాటానికి నెల రోజులైనా పడుతుందన్నారు నీలా పనిపాటలు చేసే వాళ్ళెవరూ లేరు. నీయంత విశ్వాసం వున్నవాళ్ళుకూడా లేరు. అంచాత నీకు మారుగా మరొకళ్ళని పనిలో వుంచటం నాకిష్టంలేదు. ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికెరుకో? అదట్టావుంచి అసలు సంగతిది నీ పెళ్ళాన్ని పనికి పంపించు మనింటి సంగతి నీకు తెలుసుగా! ఆ జీతం మరోళ్ళు తన్నుకుపోట మెందుకు? అది నీకే వొత్తుంది' అన్నాడు సుబ్బన్న మీసం దువ్వుతూ

వెంకన్న అంగీకార సూచకంగా తలూపి సలాం కొట్టాడు ఆ మర్నాటినుండి వెంకన్న పెళ్ళాం పనికి పోతూవచ్చింది. తెల్లవారు జామున లేచి వెళ్ళేది ఏ పదింటికో అన్నం. చారు లేకపోతే ఇంత గంజీ తీసుకొచ్చి అతని మొహాన కొట్టేది తన కెప్పుడు నయమవుతుందాని మీనమేషాలు లెక్క పెడుతూ కూర్చున్నాడు వెంకన్న. పెళ్ళై మూడు నెలలైనా కాలేదు. ఏ ముచ్చటా తీరలేదు. అదీ అతని భార్య హృదయంలో కుతకుతమంటూన్న బాధ

ఇలా పది రోజులు గడిచాయి.

'అదేం పాపమోకాని ఆచార్యులవారి మాత్రలకు జ్వరం అవగింజంతైనా తిరుగు మొహం చూపలేదు.

'ఆ సుబ్బన్న ఆచార్యులు గోరికి పురెక్కించి వుంటాడు. ఆడి సయ్యాటలు సాగొద్దూ!'

అతని చుట్ట ఆరిపోయింది.

'ఎదవ సుట్టలు ఖామందులు-పెళ్ళాలు-సుట్టలోళ్ళు అందరూ దగా చేసేవాళ్ళే!' అంటూ తుబుక్కున వుమ్మేశాడు మరో అగ్గిపుల్ల వెలిగించి చుట్ట అంటించాడు.

అప్పుడే కథ అడ్డంతిరిగింది. సుబ్బన్న యిల్లాలు పుట్టింటికి జారుకుంది సుబ్బన్నక్కలిగిన కష్టాలు రెండు—రెండు పూటలూ పంచభక్ష్య పరమాన్నాలతో భుజిస్తుంటే అది జీర్ణం కావటంలేదు అతన మనసు అతన్ని తిన్నగావుండనీయటంలేదు ఈ క్లిష్టపరిస్థితుల్లో అతను వెంకన్న పెళ్ళాన్ని వశపర్చుకుని సీపాలాంటి తన యిల్లాలులేని లోపం తీర్చుకున్నాడు

అయితే అతి రహస్యం బట్టబయలన్నట్టు ఆ విషయం వెంకన్నకు తెలిసిపోయింది. నలుగురూ నాలుగు రకాలుగా అతనికి నూరిపోశారు ఒకనాడు రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరి సుబ్బన్న యిల్లు చేరుకున్నాడు. నెమ్మదిగా గోడద్దూకి లోపల కెళ్ళాడు. సుబ్బన్న పడక గది కిటికీ తీసివుంది. పక్కగా నిలబడి లోపలికి తొంగి చూశాడు

'వెంకన్న చస్తే ఏంచేస్తావే?' అనడిగాడు సుబ్బన్న.

'నాకేం బెంగ! మీ రున్నారుగా!' అంది

ఈ సంభాషణ అలావుంచి వెంకన్న ఘోరమైన దృశ్యం చూశాడు. పాపం! వెంకన్న ఇలా హఠాత్తుగా వస్తాడని తెలిసి వుంటే సుబ్బన్న జాగ్రత్త పడేవాడు. దబదబమని తలుపు బాదాడు వెంకన్న. భయంతో బేజారెత్తిన సుబ్బన్న తలుపు తీశాడు.

జుట్టు పట్టుకుని పెళ్ళాన్ని బయటకు లాక్కొచ్చాడు. చిత్తంవచ్చినట్టు చావగొట్టాడు.

'నా గుమ్మం యింక తొక్కకు. పోయి సావు,' అన్నాడు ఒక్క తాపు తన్ని

"ఇంక ఆళ్ళ బతుకుల మాటేవిటి? మీరు సదువుకున్నోరు కదా! సెప్పండి సూద్దాం."

ప్రశ్నవేసి జవాబుకోసం నాకేసి చూసి నవ్వాడు నిజానికి నా కెలాంటి మార్గమూ కనపడలేదు.

"ఆడి పెళ్ళాం లచ్చి - అదేనండి దాని పేరు - వురిపోసుకు సచ్చింది. నలుగుర్లో తల యెత్తుకు తిరగలేక ఎంకన్న కూడా బలవంతాన పాణం తీసుకున్నాడు" అని కథ ముగించాడు

గడియారంవంక చూశాను, 'అమ్మో! ఒంటి గంటైంది' అన్నాను

"అలాగా బాబయా! అయితే నా కాలస్య మవుతూంది. జరూరుగా పోవాలని సెప్పా నుగా!" అంటూ లేచాడతను.

"ఈ చీకట్లో ఎలా వెడతావయ్యా? భయం వేయటం లేదూ నీకు? పురుగూ - పుట్రా వుంటాయి."

"అదంతా నాకు అలవాటే!" అంటూ అతను చీకట్లో కలిసిపోయాడు. జరిగినదంతా తల్చుకుంటే ఆశ్చర్యం వేసింది సుందరం ప్రళయఘోషలా పెడుతున్న గుర్రు చెవుల్ని దొలిచివేస్తోంది ఇంక నిద్రపోదామనే నిశ్చ యానికి వచ్చి లేవబోతుంటే మరో వ్యక్తి వస్తూండటం గమనించాను.

దరిదాపు ఇరవై ఏళ్లుంటాయి. గబగబా వెళ్ళి టార్చిలైటు తీసి ఆ వ్యక్తికేసి వేసి చూశాను సౌందర్యరాసి తళుక్కుమంది. సాదా రకం చీర-జాకెట్టు ధరించింది. కొప్పులోవున్న మల్లెపూలు పరిమళాన్ని వెదజల్లుతున్నాయి.

'ఏంటది? అట్టా సూత్తున్నారు? నానేమన్నా పోకిరీదాన్ననుకున్నారా? అలాంటిదాన్ని కాదం డోయ్!... అది సరేకాని అబ్బాయిగోరు! ఈ దోవంట ఎవరన్నా ఎంకాయపాలెం ఎడు తుండగా సూశారా?'

నన్ను నేను సంబాళించుకోటానికి రెండు నిమిషాలు పట్టింది ధైర్యంగా ఆ అమ్మాయి మొహంలోకి చూడలేకపోయాను.

'ఆ ..సరిగ్గా పదినిమిషాలక్రితమే ఓ మీసాల ఆసామీ ఈ దోవంట వెళ్ళాడు' ఎందుకో నా కంఠంలో వణుకు కనిపించింది.

'ఆడు మీకు ఎంకన్నకథ సెప్పాడుకదూ!'

'ఆ....కానది నీ కెలాతెలును?'

'అయ్యో!... ఆడు నా మొగుడుబాబూ!.. ఇట్టా అందర్తోనూ మాలచ్చిమిలాంటి యిల్లాలు ఆ లచ్చిమి గురించి ఆడిపోసుకుంటున్నాడు. ఆడి కతంతా నమ్మారా?'

'నీ మాటలు నాకు అర్థం కావటంలేదు. వెంకన్న కథంతా అబద్ధమంటావా?'

'అవునుబాబు! అసలు కత నానుసెప్తాను యినండి అట్టా కూకోండి నేనిట్టా కూకుంటాను మరేం భయపడకండి,' అంటూ కూర్చుంది

ఆమె చెప్పిన కథాసారాంశ మిది.

సుబ్బన్న తత్వం—తీరు—అంతా ఇది వరకటతను చెప్పినట్టే ఎటొచ్చీ వెంకన్న అమాయకుడు కాడు. వట్టిదుర్మార్గుడు. అతని పెళ్లాం లచ్చి, సావిత్రి అనసూయల్లాంటి పతివ్రత తలకు ఎంత మాత్రం తీసిపోదు అందాలరాసి. దాని కిష్టం లేకపోయినా పనిలో సాయం చేయ టానికి బలవంతాన తీసుకుపోయేవాడు. అతను ఎదురుగా వుండగానే సుబ్బన్న లచ్చిమితో సరసాలాడేవాడు వెంకన్న నవ్వి వూరుకునే వాడు అతని మనోభావం ఆ వుత్తమా యిల్లా లుకు అర్థమయ్యేదికాదు ఒకటి రెండుసార్లు లచ్చిమి పనిలోకి రానని మొండికెత్తింది. కాని ఎలాగో ఆమెక్కు నచ్చజెప్పి తీసుకుపోయాడు

ఇలా కొంత కాలం జరిగింది.

ఓనాడు యధాప్రకారంగా పని పాటలు ముగించుకుని వెంకన్న తిరుగుముఖం పట్టే వేళైంది.

"ఒసే లచ్చీ! నేను అరిజెంటుగా ఎంకాయ పాలెం పోవాల-సుబ్బన్నగోరు ఇంకా ఏదో పని బాకీ వుందన్నారు అది పూరితి చేసుకుని ఇంటికెల్లు," అనేసి వెంకన్న వుడాయించాడు. ఆమెకు మాత్రం అనుమానంగానే వుంది.

సుబ్బన్న గదిలోకి వెళ్ళగానే తలుపులుబిడా యించాడు. ఆఅమాయకురాలుగజగజలాడింది.

"మరేం బయటపడకు ఎర్రిపిల్లా!....అంతా డబ్బుతో వుంది నీ మొగుడికి ఈ వుదయం యాభై రూపాయలు ముట్టసెప్పాను. ఆడు ఒప్పేసుకున్నాడు. ఇంక మనదే రాజ్జం!"

సుబ్బన్న అట్టహాసంగా నవ్వాడు.

ఇద్దరూ కొంతసేపు పెనగులాడారు. చివరి కెలాగో లచ్చిమి తలుపు తీసుకుని బయట పడింది ఆ వూళ్ళో నలుగురు పెద్దలతోనూ తనక్కలిగిన పరాభవాన్ని చెప్పకుని ఏడ్చింది. చివరకు అవమానం సహించలేక వురిపోసుకు చచ్చింది.

వెంకన్న ఎంకాయ పాలెంనుంచి అయిదో నాడు తిరిగివచ్చాడు. నలుగురూ మొహం వాచేట్టు చీవాట్లుపెట్టి తుబుక్కున వుమ్మేశారు లచ్చిమికి కళంకం ఆపాదించి తప్పంతా ఆమెదేనని ఆమె వ్యభిచారిణని ప్రచారం చేయటం మొదలెట్టాడు. కాని ఆమె గుణ గణాలు తెలిసిన గ్రామస్తులు అతని మాటలు విశ్వసించలేదు ఆఖరుకు విసిగి వెంకన్న కూడా ఆత్మహత్య చేసుకున్నాడు

స్వేచ్ఛగా ఒక్కసారి వూపిరి పీల్చాను

'అయితే వెంకన్న మంచాన పడటం అబద్ధమంటావా?'

'అంతా వుత్తది-నాకతే సరైంది-నమ్మండి. నాకు ఏలవుతోంది ఆడు మీకు దొంగ కత సెపుతాడనే అసలు సంగతి సెపుదామని వచ్చాను' అంటూ వచ్చిన దోవంట ఆ అమ్మాయి వెళ్ళిపోయింది. ఇంకా ఎన్నో ప్రశ్న లడగాలనుకున్నాను కాని ఆమె వెళ్ళిపోయాక అవన్నీ వరసగా జ్ఞప్తికొచ్చాయి గడియారం వంక చూస్తే రెండయింది మరో గంటక్కాని నిద్రపట్టలేదు.

ఆరు గంటలకు సుందరం నిద్రలేపాడు. పక్షులు కిలకిలమంటున్నాయి, చల్లటి తుషార పవనాలు వస్తున్నాయి ఇంజను స్టార్టుచేశాడు. లారీ కదిలింది ఇద్దరం ఆశ్చర్యపోయాం రాత్రి జరిగిన సంఘటనంతా వివరించాను

''అవునండోయ్! నేను మీతో చెబుదామను కుంటూనే మర్చిపోయాను. మూడు నాలుగు నెలల క్రితం ఆ సావడిదగ్గిర మొగుడూ-పెళ్లాం వురిపోసుకున్నారట - అందుచేత వాళ్ళిద్దరూ ఇక్కడ దెయ్యాలై తిరుగుతున్నారట చీకటి పడితే ఈ దోవంట ఎవరూ వెళ్ళరు ఆ సంగతి నాకు బొత్తిగా జ్ఞాపకంలేదు. అదలావుంచి నేను ఆ వెంకన్నను-లచ్చిని సూరంపూడిలో చూశాను మీకు కథలు చెప్పిన వాళ్ళిద్దరూ ఎలా వుంటారో గుర్తులు చెప్పండి'' అన్నాడు సుందరం.

నాకు ముచ్చెమటలు పోశాయి. ఇద్దర్నీ వివరించాను

''అచ్చంగా వాళ్లు కూడా అలాగే వుంటారు సుమండి... ఆ అమ్మాయి ఆకుపచ్చ చీరేనా కట్టుకుంటు? చనిపోయే ముందు ఆ చీరే కట్టు కుందట!''

''అ...గుర్తుకు వస్తోంది ఆకుపచ్చ చీరే'' అని నోరావలించాను.

''అయితే ఇంకేం?... ఆ దెయ్యాలే మీతో తమ కథలు చెప్పకుని, తాము నిర్దోషులమని నిరూపించుకోటానికి ప్రయత్నించాయన్నమాట! భలే!....నన్ను లేపాల్సింది. నాలుగు ప్రశ్నలు వేసి అసలు సంగతి తెలుసుకునేవాణ్ణి'' సుందరం నవ్వాడు నేను బలవంతాన భయంగా నవ్వాను

నిజంగా రాత్రి నాకు కథలు చెప్పినవాళ్లు సజీవ మానవులుకారని, దెయ్యాలని తెలిసి వుంటే అంత నిర్భయంగా మాట్లాడ కలిగి వుండేవాణ్ణా? ఆ అమ్మాయి ''ఆడు నా మొగుడు'' అంది అయితే నిజమేనన్న మాట! అయినా నిశ్శిరాత్రి ఓ పడుచుపిల్ల నాతో మాట్లా డ్డానికి వచ్చినప్పుడు దీంటో అసహజత్వం అనుమానానికాస్కారంవున్నాయన్న అలోచనైనా నాకు తట్టనేలేదు ఈ కథకోసమే లారీ ఆగి పోయిందేమో! మరో సందేహం వుండి పోయింది

'అయితే సుందరంగారూ!...ఇంతకీ తప్పు ఎవరిదంటారు? ఇందులో ఎవరికథ యదార్థం?'

'అక్కడే తమాషా అంతా వుందండి. ఆ సంగతి వూళ్లోవాళ్ళకి తెలియదు. కొందరు అలాచెప్తారు. కొందరు యిలాచెప్తారు. సుబ్బన్న నడిగితే తనకేం తెలియదన్నాడట!'

లారీ చకచకా వెడుతోంది.

నా మెదడుమాత్రం నిన్నటి సంఘటనల్ని తిరగదోడుతోంది ★